పత్రికాప్రకటన,

పెద్దాపురం, అక్టోబరు-24, 2017.

పట్టణ ప్రాంతాలలోని పేదలందరికి శాశ్వత గృహాలు నిర్మించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంశాఖామంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం పెద్దాపురం మండలం వాలుతిమ్మాపురం గ్రామంలో ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం క్రింద 54 బ్లాకులుగా నిర్మాణంలో ఉన్న 1724 జి ప్లస్ 3 గృహాల సముదాయాన్ని సందర్శించి, ప్రతి ఇంటిని ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేదలందరు శాశ్వత గృహాల్లో నివసించాలని, ఉన్నత వర్గాలకు దీటుగా పట్టణ ప్రాంతాల్లో అపార్టుమెంటులుగా నిర్మించాలనే సంకల్పంతో పేదవారికి అందరికి ఇళ్ళు అనే పథకం ద్వారా రాష్ట్రంలో ప్రప్రధమంగా పెద్దాపురం పట్టణంలో నిర్మాణం జరుగుతుందన్నారు. తొలి విడతగా పెద్దాపురంలో 1724 ఇళ్ళు నిర్మాణానికి లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని పేదవాళ్ళకు 300 చదరపు అడుగుల్లో 5.51 లక్షల రూపాయలు ఖరీదుగల ప్లాట్లను నిర్మాణం చేపడుతున్నారని, అలాగే 365 చదరపు అడుగులుతో 6.46 లక్షల విలువగల ప్లాట్లను, 430 చదరపు అడుగులతో 7.32 లక్షల విలువగల ప్లాట్లను పేదలు నివసించేలా అన్ని వసతులతో నిర్మాణం చేపడుతున్నారన్నారు. లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం నుండి ఒక లక్షా 50 వేలు రూపాయలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక లక్షా 50 వేల రూపాయలు కలిపి మొత్తం 3 లక్షలు రూపాయలు సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ గృహాల సముదాయాల్లో రోడ్లు, డ్రైన్లు, త్రాగునీరు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. గృహాల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంవత్సరంలోగా నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపట్టి లబ్దిదారులకు అందచేయడం జరుగుతుందన్నారు. సామర్లకోట పురపాలక సంఘ పరిధిలో 1200 గృహాలు నిర్మాణం ఈ పథకం ద్వారా చేపడుతున్నట్లు చెప్పారు. వచ్చే సంక్రాంతినాటికి కొన్ని బ్లాకులు నిర్మాణాలు పూర్తిచేసి లబ్దిదారులకు గృహప్రవేశాలు చేయించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దాపురం పట్టణంలోని నిరుపేదలకు మరో విడత 1672 గృహాలు ఈ సంవత్సరం మంజూరయినాయని వీటి నిర్మాణాలను త్వరలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు నిరుపేదలను గుర్తించి వారికి ఈ పథకం ద్వారా శాశ్వత గృహాలు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు పెద్దాపురం, సామర్లకోట పట్టణాలకు ఈ పథకం ద్వారా గృహాలు మంజూరు చేశారని అన్నారు. ఈ గృహాల సముదాయాల్లో లబ్దిదారులకు రేషన్‌షాపు, కిరాణా, పాఠశాల ఏర్పాటుతో పాటు షాపింగు మార్కెట్, పార్కు, తదితర మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. లబ్దిదారులు గృహాల నిర్మాణాల నాణ్యతను పరిశీలించుకోవాలని సూచించారు. పెద్దాపురం పట్టణంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని 35 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. పట్టణాన్ని విశాఖపట్నం, హైదరాబాదు వంటి మహా పట్టణాలుగా పెద్దాపురాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు.

లబ్దిదారులకు బ్యాంకులు ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, తీసుకున్న రుణాలను తిరిగి వాయిదాల్లో చెల్లించుకోవాలన్నారు. ప్రతి పేదవాడికి ఆదాయం సమకూరేలా ప్రతి నెల 10 వేల రూపాయలు సంపాదించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడవలసిన బాధ్యత తనపై ఉందని, అలాగే పెద్దాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. రోడ్లు విస్తరణలో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయేవారికి వేరే ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వడంతో పాటు గృహాలు నిర్మిస్తామన్నారు. లబ్దిదారులు వారి ఇళ్ళలోనే నివసించాలని ఎట్టి పరిస్థితుల్లోను వారు అమ్ముకోరాదని, అలా చేసినవారికి మరల ఇల్లు మంజూరు చేయడం జరగదని అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ అందరికి ఇల్లు అనే పథకం ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడి, రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పేదవాళ్ళు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఇల్లులేని నిరుపేదలకు శాశ్వత గృహాలు నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగా పెద్దాపురం పట్టణానికి 1724 ఇళ్ళు మంజూరుకు ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప కృషి చేశారని అన్నారు. గత 40 సంవత్సరాలు పెద్దాపురంలో జరగని అభివృద్ధి ఈ మూడున్నర సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాష్ట్రంలోనే ప్రప్రధమంగా గృహ సముదాయాలు నిర్మాణం జరుగుతుందని అన్నారు. రైతులు, డ్వాక్రా సంఘాలకు రుణమాఫీతో పాటు ఎస్.సి, బి.సి, కాపు కార్పొరేషన్ ద్వారా రుణసౌకర్యం కలగచేశారని అన్నారు. గోదావరి అర్బన్ డవలప్మెంటు అదారిటీ (గుడా) చైర్మన్ గన్ని కృష్ణ మాట్లాడుతూ పెద్దాపురంలో 1724 గృహాలు మంజూరు చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన వరమని, వచ్చే రెండేళ్ళలో రాష్ట్రంలో ఇల్లులేని పేదలెవరూ ఉండకుండా ప్రతి ఒక్కరికి శాశ్వత గృహాలు కట్టిస్తారన్నారు. ఈ గృహాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గృహనిర్మాణం, లబ్దిదారులకు సబ్సిడీ, బ్యాంకులు ద్వారా రుణసౌకర్యం, రుణాలు వాయిదాల్లో ఏ విధంగా చెల్లించాలి అనే విషయాలను తెలియచేస్తూ లబ్దిదారులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డవలప్మెంటు కార్పొరేషన్ (ఏపిటిడ్కో) ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆ కార్పొరేషన్ ఎస్.ఇ బి.శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో 8 పురపాలక సంఘాల్లో 19 వేల 242 గృహాలు ప్రధానమంత్ర ఆవాసయోజన పథకం క్రింద నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగా పెద్దాపురంలో 1724 గృహాలు నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. లబ్దిదారులకు 3 లక్షలు రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీగా చెల్లించి లబ్దిదారుని వాటా సొమ్ము మినహా మిగిలిన సొమ్ము బ్యాంకులు ద్వారా రుణ సౌకర్యం కల్పించి అపార్టుమెంట్లు మాదిరిగా నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కురిపూరిరాజు, ఆర్డిఓ వి.విశ్వేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ బి.ఆర్.శేషాద్రి, ఎల్.డి.ఎం సుబ్రహ్మణ్యం, ఆత్మా చైర్మన్ కె.రాంబాబు, రంధి సత్యనారాయణ, తహశీల్దార్ జి.వరహాలయ్య, కౌన్సిలర్లు, ఏపిటిడ్కో ఇఇ పి.రీటా, బ్యాంకు మేనేజర్సు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు. నెట్లో ఫోటోలు పెట్టబడినవి. // సమాచార శాఖచే జారీ //